

**అమ్మా ఓటు నాకే..:** నిర్మల్ పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



**జైనథ్ :** బీజేపీ నాయకుడికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న



**బజ్జీలు రెడీ..ఓటుకు రెడీనా:** ఉట్నూర్ హోటల్లో బజ్జీలు తీస్తున్న ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్



**మామకే మీ ఓటు:** లక్ష్మణచాంద పీచరలో అల్లోల కోడలు దివ్యారెడ్డి

# గడప గడపకూ
# గులాబీ సేన



**మన మంచికే మన పార్టీ:** ఉట్నూర్: బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలతో అవగాహన కల్పిస్తూ..

**నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం**

**ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థులు**

**పట్టణాలు, పల్లెల్లో పెరుగుతున్న ఆదరణ**

**భారీగా చేరికలు**



**మిరప బజ్జ ఘాటు.. కారుకు ఓటు:** నార్నూర్: హోటల్లో బజ్జీలు తీస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఆసిఫాబాద్ అభ్యర్థి కోవలక్ష్మి



**అవ్వా కారును గుర్తుంచుకో..:** భైంసా టౌన్: కుంబిలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు



**కారు గుర్తుకే ఓటేద్దాం:** భైంసా: బీఆర్ఎస్‌కు ఓటేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



**కేసీఆర్‌ను సీఎం చేద్దాం:** ఖానాపూర్ టౌన్ : విద్యానగర్‌లో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



**కేసీఆర్‌కే ఓటెయ్యాలే:** తాంసి: మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం



ఎదులాపురం : మ్యానిఫెస్టో పత్రాన్ని అందజేస్తున్న పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు స్వరూపరాణి



**యువత చూపు బీఆర్ఎస్ వైపు:** దిలావర్‌పూర్: బీఆర్ఎస్ తరఫున ప్రచారం చేస్తున్న యువకులు



**జైకేసీఆర్.. జైజై బీఆర్ఎస్:** సొనాల బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్



**గులాబీ జెండాకే మద్దతు:** దస్తురాబాద్ : ఎర్రగుంట గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

**ఎన్నికలు సమీపిస్తున్న** నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. బుధవారం నిర్మల్ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ముధోల్ నియోజకవర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఖానాపూర్ అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను ఉట్నూర్‌లో బీఆర్ఎస్‌లో నాయకులు సన్మానించారు. ఆదిలాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో అభ్యర్థి జోగు రామన్న సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. బోథ్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు నేరడిగొండలో అభ్యర్థి అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భ ంగా పార్టీ గెలుపునకు కృషి చేయాలని వారికి సూచించారు. నార్నూర్‌లో ఆసిఫాబాద్ అభ్యర్థి కోవ లక్ష్మి ప్రచారం చేశారు. మండల కేంద్రంలో అందరినీ కలుస్తూ తనను గెలిపించాలని కోరారు.